నీ వాక్యము నన్ను బ్రతికించియున్నది. కీర్తనలు 119:50
నీ వాక్యములు వెల్లడిఅగుట తోడనే వెలుగు కలుగును. కీర్తనలు 119:130

వాక్యపు వెలుగు

హోలిస్పిరిట్ పవర్ మినిస్ట్రీస్, రేణిగుంట

# ప్రభువు

మూలవాక్యము: యోహాను 20:13,28– వారు – అమ్మా, యెందుకు ఏడ్చుచున్నావని ఆమెను అడుగగా ఆమె – నా ప్రభువును ఎవరో యెత్తికొని పోయిరి; ఆయనను ఎక్కడ ఉంచిరో నాకు తెలియలేదని చెప్పెను

ప్రభుత్వము చేయువారిని ప్రభువు అంటారు. అనగా పరిపాలించువాడు అని అర్ధం. తన పరిపలన లోవున్న ప్రజలందరి యోగ క్షేమములు చూచుట ప్రభువు బాధ్యత. ఈ లోక ప్రభువులు ఆ బాధ్యతలు ఎంత వరకు నిర్వర్తిస్తున్నారో చూస్తున్నాము. అయితే మనము ధ్యానించబోతున్న ఈ ప్రభువు మహత్తు గల తన మాట చేత సమస్తమును సృజించి పరిపాలించుచున్న వాడు. అట్టి ప్రభువును గూర్చి ధ్యానము చేసుకుందాం.

(యెహోవా) YHWH Tetragrammaton; When translated it in to english becomes **LORD** (All capitals) తెలుగులో "**ప్రభువు**" అని వ్రాసేటప్పుడు అక్షరాలు పెద్దవిగా వ్రాయటం సబబు. **ప్రభువు** అంటే ఆంగ్లములో **LORD** అని సంబోధిస్తారు. ఒక్క మాటలో చెప్పాలంటే దేవున్ని **ప్రభువు** అని పిలవడం పరిపాటి. అయితే క్రైస్తవ్యాన్ని చాలా మంది ఒక ప్రశ్న వేస్తున్నారు. ఏమిటంటే మీరు అందరు యేసు క్రీస్తుని దేవుడు అంటున్నారు. క్రీస్తు తన నోటితో ఎప్పుడైన దేవుడు అని చెప్పినాడా? అని ఒక్క వచనము చూపించమని సవాలు చేస్తారు. ఆ సవాలుని మేము మనస్ఫూర్తిగా స్వీకరిస్తున్నాము.

యేసు క్రీస్తు **ప్రభువు** అని అనేక మంది ప్రవక్తలు చెప్పినారు, ప్రత్యేకించి క్రీస్తు తన నోటితో చెప్పి యున్నారు. ఎక్కడంటే

**యోహా 13:13** బోధకుడనియు, **ప్రభువ**నియు మీరు నన్ను పిలుచుచున్నారు; నేను బోధకుడను **ప్రభువు**ను గనుక మీరిట్లు పిలుచుట న్యాయమే.

**ఎవరికి ప్రభువు:**

**1.నా ప్రభువు:** యోహాను 20:13,28– వారు – అమ్మా, యెందుకు ఏడ్చుచున్నావని ఆమెను అడుగగా ఆమె – నా **ప్రభువు**ను ఎవరో యెత్తికొని పోయిరి; ఆయనను ఎక్కడ ఉంచిరో నాకు తెలియలేదని చెప్పెను

**2.నీ ప్రభువు** (సంఘమునకు వర్తమానము) **:** కీర్తనలు 45:11– ఈ రాజు నీ **ప్రభువు** అతడు నీ సౌందర్య మును కోరిన వాడు అతనికి నమస్కరించుము.

**3.మీ ప్రభువు (రాకడ హెచ్చరిక) :** మత్తయి 24:42- కావున ఏ దినమున మీ **ప్రభువు** వచ్చునో మీకు తెలియదు గనుక మెలకువగా నుండుడి.

**4.మన ప్రభువు (ఆశీర్వాదము):** రోమా 16:24- మన **ప్రభువైన** యేసుక్రీస్తు కృప మీకు తోడైయుండును గాక.

5. రాజులకు **ప్రభువు (ప్రభువు శక్తి)** : దాని 2:47- మరియు రాజు-ఈ మర్మమును బయలుపరచుటకు నీవు సమర్థుడవైతివే; నీ దేవుడు దేవతలకు దేవుడును రాజులకు **ప్రభువు**ను మర్మములు బయలుపరచువాడునై యున్నాడని దానియేలునకు ప్రత్యుత్తరమిచ్చెను.

6. ప్రభువులకు **ప్రభువు** (ప్రభువు నామము): ప్రక 19:16- రాజులకు రాజును **ప్రభువు**లకు **ప్రభువు**ను అను నామము ఆయన వస్త్రము మీదను తొడమీదను వ్రాయబడియున్నది.

7. ప్రవక్తల ఆత్మలకు దేవుడగు **ప్రభువు**: ప్రక 22:6- మరియు ఆ దూత యీలాగు నాతో చెప్పెను- ఈ మాటలు నమ్మకములును సత్యములునై యున్నవి; ప్రవక్తల ఆత్మలకు దేవుడగు **ప్రభువు,** త్వరలో సంభవింపవలసిన వాటిని తన దాసులకు చూపుటకై తన దూతను పంపెను.

8. సైన్యములకు అధిపతియగు **ప్రభువు**: రోమా 9:29- మరియు యెషయా ముందు చెప్పిన ప్రకారము- సైన్యములకు అధిపతియగు **ప్రభువు,** మనకు సంతానము శేషింపచేయక పోయినయెడల సొదొమవలె నగుదుము, గొమొఱ్ఱాను పోలియుందుము

9. విశ్రాంతి దినమునకు **ప్రభువు**: మార్కు 2:28
అందువలన మనుష్య కుమారుడు విశ్రాంతి దినమునకును ప్రభువైయున్నాడని వారితో చెప్పెను.

10.అందరికి **ప్రభువు**: అ పో 10:36- యేసుక్రీస్తు అందరికి **ప్రభువు**. ఆయన ద్వారా దేవుడు సమాధానకరమైన సువార్తను ప్రకటించి ఇశ్రాయేలీయులకు పంపిన వర్తమానము మీరెరుగుదురు.

**ప్రభువు ఎలాంటి గుణలక్షణాలు కలిగియున్నాడు:**

**1. నీతిగల న్యాయాధిపతియైన ప్రభువు:** 2తిమో 4:8- ఇక మీదట నా కొరకు నీతికిరీటముంచబడియున్నది. ఆ దినమందు **నీతిగల న్యాయాధిపతియైన ప్రభువు** అది నాకును నాకుమాత్రమే కాకుండా తన ప్రత్యక్షతను అపేక్షించు వారికందరికిని అనుగ్రహించును.

2. నమ్మదగిన **ప్రభువు**: 2థెస్స 3:3- అయితే **ప్రభువు** నమ్మదగిన వాడు; ఆయన మిమ్మును స్థిరపరచి దుష్టత్వమునుండి కాపాడును.

3. సమాధానకర్తయగు **ప్రభువు**: 2థెస్స 3:16- సమాధానకర్తయగు **ప్రభువు** తానే యెల్లప్పుడును ప్రతి విధముచేతను మీకు సమాధానము అనుగ్రహించును గాక. **ప్రభువు** మీకందరికి తోడైయుండును గాక!

4. దయాళుడైన **ప్రభువు**: 1పేతు 2:1-3 - **ప్రభువు** దయాళుడని మీరు రుచిచూచియున్న యెడల సమస్తమైన దుష్టత్వమును, సమస్తమైన కపటమును, వేషధారణను, అసూయను, సమస్త దూషణమాటలను మాని, క్రొత్తగా జన్మించిన శిశువులను పోలినవారై, నిర్మలమైన వాక్యమను పాలవలన రక్షణ విషయములో ఎదుగు నిమిత్తము, ఆపాలను అపేక్షించుడి.

**ప్రభువును నేను ఏమి చేయాలి:**

**1.ఒప్పుకోవాలి, హృదయమందు విశ్వసించాలి :రోమా 10:9**

అదేమనగా- యేసు **ప్రభువ**ని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించినయెడల, నీవు రక్షింపబడుదువు

మన పితరులలో అనేకులు, ప్రవక్తలు క్రీస్తుని **ప్రభువ**ని ఒప్పుకొన్నారు.

- యేసు **ప్రభువ**ని ఒప్పుకొను వాడు దుర్నీతి నుండి తొలగిపోవలెను(2తిమొ 2:19).

**ఉదా:-** దావీదు కీర్త 110:1 **ప్రభువు** నా **ప్రభువు**తో సెలవిచ్చినదేమనగా అని చెప్తున్నాడు. ఆలాగుననే యేసుని మన **ప్రభువు** అని ఒప్పుకోవాలి.

ఇద్దరు **ప్రభువులు** ఎవరు ? ఒకరు తండ్రియైన యెహోవా, మరొకరు కుమారుడైన యేసుక్రీస్తు.

2.ప్రార్థించాలి : రోమా 10:13- ఎందుకనగా- **ప్రభువు** నామమును బట్టి ప్రార్థన చేయువాడెవడో వాడు రక్షింపబడును.

3. ప్రేమించాలి: 1కొరి 16:22- ఎవడైనను **ప్రభువు**ను ప్రేమింపకుంటే వాడు శపింపబడును గాక!

4. తగ్గించుకోవాలి: యాకో 4:10- **ప్రభువు** దృష్టికి మిమ్మును మీరు తగ్గించుకొనుడి, అప్పుడాయన మిమ్మును హెచ్చించును.

5.లోబడాలి : ఎఫెస్సీ 5:22- స్త్రీలారా, **ప్రభువు**నకు వలె మీ సొంతపురుషులకు లోబడియుండుడి.

ఎఫెస్సీ 6:1- పిల్లలారా **ప్రభువు** నందు మీ తలిదండ్రులకు విధేయులైయుండుడి; ఇది ధర్మమే

6.సంతోషపెట్టాలి: 1కొరి 7:32- మీరు చింతలేని వారై యుండవలెనని కోరుచున్నాను. పెండ్లి కాని వాడు **ప్రభువు**ను ఏలాగు సంతోషపెట్టగలనని **ప్రభువు** విషయమైన కార్యములను గూర్చి చింతించుచున్నాడు.

7. ప్రతిష్ఠించాలి: 1పేతు 3: 15,16- నిర్మలమైన మనస్సాక్షి కలిగిన వారై,మీలో వున్న నిరీక్షణను గూర్చి మిమ్మును హేతువు అడుగు ప్రతి వానికిని సాత్వికముతోను భయముతోను సమాధానము చెప్పుటకు ఎల్లప్పుడు సిద్ధముగా ఉండి, మీ హృదయములయందు క్రీస్తును **ప్రభువు**గా ప్రతిష్ఠించుడి.

8. ఆనందించాలి : ఫిలిప్పీ 4:4- ఎల్లప్పుడును **ప్రభువు** నందు ఆనందించుడి.మరల చెప్పుదును ఆనందించుడి.

9. **ప్రభువు** యెక్క శిక్షలో బోధలో పిల్లలను పెంచుడి: ఎఫెస్సి 6:4– తండ్రులారా మీ పిల్లలకు కోపము రేపక **ప్రభువు** యెక్క శిక్షలోను బోధలోను వారిని పెంచుడి.

10. తృణీకరించకూడదు: హెబ్రీ 12:5– నా కుమారుడా, **ప్రభువు** చేయు శిక్షను తృణీకరించకుము.

11. ఆయన మాట వినాలి: ద్వితి 18:16– ఈ గొప్ప అగ్ని నాకు ఇకను కనబడకుండును గాక అని చెప్పితివి. ఆ సమయమున నీ దేవుడైన యెహోవాను నీవు అడిగిన వాటన్నిటి చొప్పున నీ దేవుడైన యెహోవా నీ మధ్యను నా వంటి ప్రవక్తను నీ సహోదరులలో నీకొరకు పుట్టించును, ఆయన మాట నీవు వినవలెను

మత్తయి 3:17–మరియు–ఇదిగో ఈయనే నా ప్రియ కుమారుడు, ఈయనయందు నేనానందించుచున్నానని యెక శబ్ధము ఆకాశము నుండి వచ్చెను. ఇది ప్రభువైన యేసుక్రీస్తును గూర్చియే.

**ముగింపు:–**

**మనకు ప్రభువు ఒక్కడే; ఆయన యేసుక్రీస్తు : 1కొరి 8:6–** ఆకాశమందైనను భూమిమీదనైనను దేవతలన బడినవి యున్నను మనకు ఒక్కడే దేవుడున్నాడు. ఆయన తండ్రి; ఆయన నుండి సమస్తమును కలిగెను. ఆయన నిమిత్తము మనమున్నాము. మరియు **మనకు ప్రభువు ఒక్కడే; ఆయన యేసుక్రీస్తు** ఆయన ద్వారా సమస్తమును కలిగెను మనము ఆయన ద్వారా కలిగినవారము.

ఎఫె 4:5– **ప్రభువు** ఒక్కడే, విశ్వాసమొక్కటే బాప్తిస్మమొక్కటే...

1కొరింథీ 16:22– ......**ప్రభువు** వచ్చుచున్నాడు

క్రీస్తును మన హృదయములో ప్రభువుగా ప్రతిష్ఠించి ఆయనకులోబడి ఆయనకు ప్రార్ధించడం ద్వారా రక్షించబడతాము అని వాక్యము తెలియజేస్తుంది.**ప్రభువు** త్వరగా వచ్చుచున్నాడు ఆయనను ఎదుర్కొనుటకు సిద్ధపడుదాం.

అలాంటి సిద్ధపాటు పరిశుద్ధాత్మ దేవుడు మనకనుగ్రహించును గాక!....ఆమెన్